ఎంఈడీ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

తిరుమల లడ్డూ పవిత్రతను కాపాడాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 : తిరుమల లడ్డూ పవిత్రతను కాపాడాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం నామాలగుండులోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చైర్మన్ ప్రకాశ్‌రావు సహకారంతో ఒకరోజు దీక్ష చేయనున్నట్లు అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చర్యలకు సహకరించిన అధికారులను విధుల నుంచి తొలగించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయచిత్త దీక్షకు తాము పూర్తిమద్దతు ఇస్తునట్లు ఆయన పేర్కొన్నారు.

బీసీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి

బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సా ధించుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్ర భుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లో మంగళవారం ఓ హోటల్‌లో జరిగిన తెలంగాణ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సం క్షేమ సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు తిరుపతయ్య, నిరంజన్, యూనియన్ నా యకులు ఎం. గోపీకృష్ణ, పాశం ప్రభాకర్, కమలాకర్, నరసింహ, వెంకటేశ్, శివప్రసాద్, శ్రీశైలం పాల్గొన్నారు.

- మారేడ్‌పల్లి

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లు

కేంద్ర గ్రంథాలయం పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ పల్లవి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఓయూలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వలంటీర్లు ఓయూ మెయిన్ లైబ్రరీ, దాని పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఓయూ ఎన్ఎస్ఎస్ కో – ఆర్డినేటర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ మాట్లాడుతూ.. 56వ ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా 'స్వచ్ఛతా హీ సేవ'లో భాగంగా లైబ్రరీ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఓయూ మెయిన్ లైబ్రరీతో పాటు జీహెచ్ఎంసీ పరిధిలోని పది గ్రంథాలయాలు, వాటి పరిసరాలను ఓయూ పరిధిలోని వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి శుభ్రం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

ముషీరాబాద్, సెప్టెంబర్ 24 : వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగవారం నల్లకుంట గ్రంథాలయంలో జాతీయ సేవా యోజన దినోత్సవాన్ని నిర్వహించారు. వలంటీర్లు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పాఠకులకు మంచి వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, మహేశ్ పాల్గొన్నారు..

సామాజిక సేవా కార్యక్రమాలు

చిక్కడపల్లి, సెప్టెంబర్ 24 : 55వ ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే సందర్భంగా వివిధ కళాశాలలకు సంబంధించిన వెయ్యి మంది విద్యార్థులు మంగళవారం చిక్కడపల్లిలోని కేంద్ర గ్రంథాలయం, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. 10 శాఖ గ్రంథాలయాలల్లో కూడా విద్యార్థులు శుభ్రం చేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ పల్లవి మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందు ఉంటారన్నారు. యువశక్తి దేశ నిర్మాణానికి ముఖ్యమన్నారు. నగర గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ కదిరావన్ ఆదేశాల మేరకు నగర కేంద్ర గ్రంథాలయం సంస్థ కార్యదర్శి పద్మజ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ స్టేట్ ఆఫీసర్ నర్సింగ్‌గౌడ్, అన్నపూర్ణ, స్టేట్ ఎన్ఎస్ఎస్ అధికారులు, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చాగంటి అయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, సుకేశ్‌కుమార్, వరప్రసాద్, రామ్మోహన్, వెంకటేశ్వర్ రెడ్డి, అవినాశ్, మదన్మోహన్, గ్రేడ్–1 అధికారులు చంద్రకళ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు

గ్రంథాలయంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

అమీర్‌పేట్, సెప్టెంబర్ 24 : జేబీఐటీ, గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ నగర్ గ్రంథాలయంలో తమ సేవలందించారు. గ్రంథపాలకులు హరిబాబు సూచనల మేరకు ఇక్కడి ఆవరణలోని పరిసరాలకు శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ వంలటీర్ల సేవలకు గ్రంథపాలకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే తలసానితో మాట్లాడుతున్న వయోధికుల మండలి ప్రతినిధులు

సత్యనారాయణ స్వామి వ్రతానికి రావాలని ఆహ్వానం

అమీర్‌పేట్, సెప్టెంబర్ 24 : దసరా నవరాత్రులను పురస్కరించుకుని అక్టోబర్ 4న ఎస్ఆర్ నగర్‌లోని వయోధికుల మండలి కార్యాలయంలో సభ్యులచే జరుగనున్న సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరు కావాలని కోరుతూ మండలి అధ్యక్షుడు మాణిక్‌రాటిల్ నేతృత్వంలో పలువురు వయోధికులు మంగళవారం మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. తనను కలిసేందుకు వచ్చిన ఎస్ఆర్ నగర్ వయోధికుల మండలి ప్రతినిధులను ఎమ్మెల్యే తలసాని పేరుపేరునా పలుకరిస్తూ, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండలి ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, కార్యదర్శి యాదగిరి, మాజీ అధ్యక్షులు డి.పార్థసారథి, ఆర్‌సీ కుమార్, కృష్ణదేవ్ గౌడ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

శ్రీనివాస్ నగర్ ఆయిమాత ఆలయ పరిసరాల పరిశీలనకు వచ్చిన ఏఈ కౌశిక్

సికింద్రాబాద్ : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సికింద్రాబాద్ సర్కిల్ ఏఈ కౌశిక్ సూచించారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ఆయిమాత ఆలయ పరిసర ప్రాంతాలను ఏఈతో పాటు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. బుధవారం పనులు ప్రారంభిస్తామని ఏఈ కౌశిక్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని రూ. 31. 50 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, శైలెందర్, రాజు, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 24: మోండా మార్కెట్‌లోని ఓల్డ్‌జైల్ ఖానా ప్రహరీ కూలిన ఘటనలో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఓల్డ్ జైల్ ఖానా వెనుక ఉన్న జీహెచ్ఎంసీకి చెందిన పురాతన భవనం గోడ కూలిపోయి పక్కనే ఉన్న షాపులపై పడింది. ప్రమాదంలో ఆరు టైలర్ షాపులు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని రాత్రి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులను ఘటన గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 20 పేద కుటుంబాలు నష్టపోయారని, ఈ ఘటన బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కుట్టు మిషన్‌లు ధ్వంసం కావడమే కాకుండా దసరా సందర్భంగా కుట్టేందుకు ఇచ్చిన మెటీరియల్ పని రాకుండా పోయాయని బాధితులు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఆయన ఒక్కో బాధిత కుటుంబానికి తన వ్యక్తిగతంగా 20 వేల రూపాయాల చొప్పున అందిస్తానని ప్రకటించారు. షాపులు కూలిపోయినందున వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసి ఆదుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేశ్, మహేందర్ ,అమర్, చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

మోండా మార్కెట్‌లోని ఓల్డ్ జైల్ ఖానా ప్రహరీ కూలిన నేపథ్యం ఘటనా స్థలాన్ని సందర్శించి జీహెచ్ఎంసీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని

మెట్టుగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సౌజన్యంతో పుష్పగిరి కంటి దవాఖాన ఆధ్వర్యంలో కంటి పరీక్షలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు లక్ష్మి, సతీశ్, పుష్పగిరి దవాఖాన వైద్యులు చందు, యశ్వంత్, హెచ్ఎం మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యాయులు జకియా సుల్తానా, మల్లీశ్వరి, హసీనా, నాగశృతి పాల్గొన్నారు.

- అడ్డగుట్ట

షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు కార్యాలయ సందర్శన

షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు కార్యాలయం వద్ద డిప్యూటీ మేయర్, ఇతర కార్పొరేటర్లు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24: అధ్యయన పర్యటనలో భాగంగా నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, ఇతర కార్పొరేటర్లు మేఘాలయలోని షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. పరిపాలన, ఇతర సేవల వివరాలు సమగ్రంగా తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతికత వినియోగం, ప్రజలతో మున్సిపల్ సంస్థల అనుసంధానం అంశాలపై షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రఫుల్ల బోరో, ఇతర ఇంజినీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నగర శుభ్రత, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, మురుగుజలాల నిర్వహణ, పచ్చదనం పెంపుదల, తక్కువ ఆదాయ గృహనిర్మాణం వంటి పలు ముఖ్యమైన సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తోం దని డిప్యూటీ మేయర్ కితాబిచ్చారు.

మేఘాలయలోని వివిధ మున్సిపల్ సంస్థలు అనుసరిస్తున్న పాలనా నమూనాలు, పట్టణ ప్రణాళికా వ్యూహాలు, ప్రజా సేవల విభజన పద్ధతులను నిశితంగా పరిశీలించినట్లు చెప్పారు. వాటిని హైదరాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త గురజాడ

చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం అభ్యుదయ కవి, రచయిత గురజాడ అప్పారావు సంస్మరణ సభ జరిగింది. కార్యక్రమానికి జస్టిస్ నాగమారుతీ శర్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి, గురజాడ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కన్యాశుల్కం నాటకం ద్వారా సమాజంలో మార్పుతీసుకు వచ్చి, సంఘ సంస్కరణ, భాషాసంస్కరణకూ శ్రీకారం చుట్టారని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ శైలజామిత్ర, తళ్లపల్లి చక్రపాణి, శ్రీలత వర్మ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

బేసిక్స్‌లో శిక్షణ పూర్తి..సర్టిఫికెట్లు అందజేత

సర్టిఫికెట్లు అందుకున్న అభ్యర్థులతో సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

అమీర్‌పేట్ : కమ్మసంఘం అమీర్‌పేట్ ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ ద్వారా కంప్యూటర్ బేసిక్స్‌లో 60 రోజులుగా ఉచిత శిక్షణ ఇచ్చారు. బ్యాచ్ అభ్యర్థులకు మంగళవారం సంస్థ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అమీర్‌పేట్ కమ్మ సంఘం హాల్‌లో జరిగిన కార్యక్రమానికి సంఘం ప్రధాన కార్యదర్శి మేకా రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి 65 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. తదుపరి బ్యాచ్‌కు అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలు అక్టోబర్ 8, 9 తేదీల్లో మధ్యాహ్నం 2 :30 గంటల నుంచి కమ్మ సంఘం కార్యాలయంలో జరుగుతాయని తెలిపారు. ఎటువంటి వయో పరిమితం లేదని, 10వ తరగతి ఉత్తీర్ణత ఉంటే సరిపోతుందని, వివరాలకు 9849566945, 9177661161లో సంప్రదించాలని కోరారు.

శుభాకాంక్షలు

విజయ డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుత్తా అమిత్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ భీంరావు నాయక్ ఆధ్వర్యంలో అమిత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు సురేందర్ రాథోడ్ పాల్గొన్నారు.

- ఉస్మానియా యూనివర్సిటీ

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. వెస్ట్ మారేడపల్లికి చెందిన శ్రీశైలం అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. శస్త్ర చికిత్స అవసరముందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 2.25 లక్షల ఎల్వోసీని ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు పికెట్ కార్యాలయంలో అందజేశారు.

- మారేడ్‌పల్లి

హుండీ లెక్కింపు..



అమీర్‌పేట్ హనుమాన్ ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు చేశారు. ఆలయంలోని 10 హుండీలను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి పర్యవేక్షణలో దేవాలయ ఈవో కె.జయంతి, దేవాలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. దేవాలయానికి రూ.4,18,834 ఆదాయం సమకూరిందని ఈవో కె.జయంతి తెలిపారు.

- అమీర్‌పేట్

విద్యావ్యవస్థలో సమగ్ర మార్పులు జరుగాలి

విద్యా కమిషన్ చైర్మన్ మురళికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24: విద్యావ్యవస్థలో సమగ్ర మార్పులు జరుగాలని విద్యాకమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీని ఆయన మంగళవారం సందర్శించి, పరిపాలనా భవనంలో అధికారులతో సమావేశమై వర్సిటీలో నెలకొని ఉన్న సమస్యలు, విద్యారంగ సవాళ్లు, పరిష్కారాలు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఓయూలో మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, ప్రవేశాలు, మెస్ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పరిశోధనలు, నిధుల కొరత, బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు, నియామకాలపై విస్తృతంగా చర్చించారు. విద్యారంగంలో ప్రభుత్వం ఖర్చుపెడుతున్న మొత్తంలో మూడోవంతు కూడా ప్రైవేటు పాఠశాలల్లో సగటున ఒక్కో విద్యార్థిపై ఖర్చు జరగడం లేదని, అయినప్పటికీ ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటుపడిందని గుర్తు చేశారు. పాఠ్య ప్రణాళికలో ఉన్న అంశాలతో పాటు స్పోకెన్ ఇంగ్లిష్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ వర్డ్ వంటి కనీస నైపుణ్యాల శిక్షణ ప్రారంభించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మీనారాయణ, యూజీసీ డీన్ ప్రొ. మల్లేశం, ఓఎస్డీ ప్రొ. రెడ్యానాయక్, ప్రిన్సిపాల్స్ ప్రొ. శ్రీరాములు, ప్రొ. వీరయ్య, ప్రొ. రవికుమార్, ప్రొ. చంద్రశేఖర్, ప్రొ. రవీంద్రనాథ్ మూర్తి, ప్రొ. శ్రీనివాసులు, ప్రొ. భీమా, ప్రొ. లక్ష్మణ్‌నాయక్, ప్రొ. సయీదా తలత్ సుల్తానా, ప్రొ. రమేశ్, ప్రొ. రాధికాయాదవ్, డాక్టర్ జి. అనురాధ, డాక్టర్ రామ్ బీనవేణి షెఫర్డ్ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించండి'

ఓయూ నాన్‌టీచింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ చైర్మన్ మురళికి ఓయూ ఎన్జీవోస్ అసోసియేషన్, టెక్నికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కోఠి ఉమెన్స్ కళాశాలను మహిళా విశ్వవిద్యాలయంగా ప్రకటించడంతో ఓయూ పరిధి తగ్గిందని, కళాశాలను అలాగే కొనసాగిస్తూ, ప్రత్యేకంగా నూతన ప్రాంగణంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్సిటీ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ అమలు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మురళి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CHEVELLA AT: CHEVELLA O.S.NO. 238 OF 2020

Between:

Smt. T.Vijetha ...Plaintiff

AND

E.Sudhaker Reddy & (8) others ...Defendants

To

1. Trinox Infrastructure and Developers Pvt. Ltd. Rep. by its Director Chalamacharla Prakasa Rao, S/o. Late Neelambaram, Aged about 70 Yrs., Occ: Business, R/o. H.No. 6-3-902/7/6/A, 2nd Floor, Royal Cottage, Somajiguda, Hyderabad.
2. P.Bheem Bharath, S/o. Late Agamaiah, Aged about 56 Yrs., Occ: Business, R/o. Naradlaguda Village, Shabad Mandal, R.R. District.
3. Ghanta Subba Rao, S/o. G.M.Venkata Ramaiah, Aged about 60, H.No. 8-3-1100/2/3/4/60/1, Srinagar Colony, Hyderabad.
4. G.Pundareekam, S/o. Late G.Rangaiah, Aged about 61 Yrs., Occ: Agriculture, R/o. H.No. 2-2-16/2, Flat No. 102, Vidya Nagar, D.D.Colony, Hyderabad.

That the plaintiff has filed the above mentioned suit against all of you and the defendants No. 1 to 4 and 8 for partition and separate possession in respect of land bearing Sy.No. 540/అ, admeasuring Ac. 6-00 Gts., situated at Antharam Village, Shabad Mandal, Ranga Reddy District.

That the above case is posted on 30-09-2024 for your appearance. Hence, make it convenient to attend the Hon'ble Junior Civil Judge, Chevella on 30-09-2024 at 10-30 A.M., otherwise the matter will be decided as per law.

"BY ORDER OF COURT"

Sd/- C.RAVI SHANKER GOUD, Advocate
Main Road, Moinabad, Ranga Reddy District,
Ph.No. 9848082805.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

బొల్లారం, సెప్టెంబర్ 24 : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి, బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ అన్నారు. మంగళవారం ఏడో వార్డు పరిధిలోని తిరుమలగిరి బంజారా నగర్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి, నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, బోర్డు హెల్త్ విభాగం ఉన్నతాధికారి దేవేందర్ హాజరయ్యారు. కాలనీ పార్కులోని చెత్తను చీపుర్లతో శుభ్రపరిచారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎండీ అస్లాం, ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, కోశాధికారి ఆంథోని, సర్కిల్ అధికారి అమిత్, శానిటరీ సూపర్‌వైజర్ గణేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వాహనాలు అందజేత

పారిశుధ్య కార్మికులకు వాహనాలను అందజేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, సెప్టెంబర్ 24 : మెట్టుగూడ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు మంగళవారం కార్పొరేటర్ రాసూరి సునీత చెత్త సేకరించే వాహనాలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. వారికి అన్నిరకాల సౌకర్యాలను కల్పించడంలో భాగంగానే వాహనాలను అందజేశామని తెలిపారు. ప్రజలు కూడా బాధ్యతగా నడుచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ చింతబావిలో కార్పొరేటర్ సునీత పర్యటించారు. ఈ సందర్భంగా నాలా సమీపంలో ఉన్న చిరువ్యాపారులతో మాట్లాడారు. వానల నేపథ్యంలో నాలాను ఆనుకొని వ్యాపారాలను నిర్వహించడం సురక్షితం కాదని పరిస్థితిని అర్థం చేసుకొని కాస్తా దూరంలో నిర్వహించుకోవాలని కార్పొరేటర్ సూచించారు.

గోల్కొండ క్రాస్ రోడ్స్‌లోని బ్రదర్ భక్తసింగ్ స్థాపించిన హెబ్రోను చర్చి వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం నిర్వహించారు. దైవ సేవకులు బ్రదర్ జాన్ సుబ్బారెడ్డి, జోసెఫ్ కురియన్ల ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర రావు విచ్చేశారు. - చిక్కడపల్లి

26న పాడి రైతుల సమస్యలపై ధర్నా

పాడిరైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం, టీజీ విజయ డెయిరీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 26న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ తెలిపారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ప్రొ. అరిబండి ప్రసాద రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌తో కలిసి ఆవిష్కరించారు.

- చిక్కడపల్లి

కంటోన్మెంట్ ఆరోవార్డు పరిధిలోని మహాత్మా నగర్‌లో డ్రైనేజీ సమస్య ఉండడంతో బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్ మంగళవారం సిబ్బందితో పనులు చేయించారు.

- బొల్లారం

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE AT SECUNDERABAD O.S.No. 717 OF 2024

Between:

Smt. Mallula Nagalaxmi & 2 others ...Plaintiffs

And

1. The Tahsildar, Alwal Mandal, Secunderabad
2. All Concerned ...Defendants

To

All Concerned

NOTICE

Please take notice that the above named Plaintiffs filed above Suit for declaring them as Legal Heirs of late Sri Mallula Gangadhar who died on 20-11-2023 and now the matter is posted for publication seeking any claims or objections from any concerned. Hence, if any person(s) is/are having any claims or objections they can appear before this Hon'ble Court on 04-10-2024 at 10-30 AM, either in person or through an advocate duly instructed by you, with all relevant evidences, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Court//

K.HARI BABU, Advocate
MIG-17, Dharmareddy Colony,
Phase-I, KPHB,
Hyderabad-500 072, T.S.,
Cell No. 9948108151.